# పండుగ ప్రయాణం

## శ్రీ మధిర భానుమూర్తి

హోటల్లో పడకకుర్చీలో పడుకుని, భోజనం అప్పుడే చేసిన కారణంగా భుక్తాయాసం తీర్చుకుంటూ, అప్పుడే వచ్చిన వార్తా పత్రికని చూస్తున్నాడు సూర్యం. అంతగా మరీ వింతయిన విషయాలేవీ వుంటే పైకి చదివితే సరోజ కూడా విని ఆసక్తితో వాటిని గురించిన తన అమూల్యమైన అభిప్రాయాన్ని, తనకు వుచితమని తోచిన విమర్శలని చెప్పటానికప్పుడు అందజేస్తూనే ఆ మధ్యనే క్రొత్తగా ప్రక్కింటి కమలమ్మగారి దగ్గర నేర్చుకున్న లేసు అల్లిక అల్లుకుంటూంది. మొత్తానికి వాతావరణం ప్రశాంతంగానే వుందని చెప్పవచ్చు.

ఇలా వుండగా పోస్టుమాన్ వచ్చి వుత్తరాలిచ్చి వెళ్ళాడు. ఆ విషయం గమనించిన సరోజ చాలా ఆత్రంగా పైన చిరునామాల దస్తూరీ పరీక్ష చెయ్యటానికి విశ్వప్రయత్నం చేసినా గాని, అవి ఆమెకంట బడనీయకుండా జాగ్రత్తపడి, ఒక్కొక్క వుత్తరమే విప్పి చదవటం మొదలుపెట్టాడు. అవన్నీ తనకి ఏ విధంగానూ సంబంధించినవి కాకపోయినప్పటికీ, తనకి అవసరమైన వుత్తరం చివరికయినా రాక పోతుందా అనే ధైర్యంతో వోపికగా అంతసేపూ అతని కుర్చీ ప్రక్కనే కూచుంది—ఆ వుత్తరాల్లోకి చూస్తూ. కాని అతను అన్నీ చదివి చివరకి ఒక కవరు మాత్రం విప్పకుండానే అలాగే మడిచి జేబులో పెట్టేసుకుని ఏమీ ఎరగనట్టు పేపరు చదువుకోవటం ప్రారంభించేసరికి సరోజకి తని కోపం వచ్చింది. అంతలోనే తను కోపం ప్రదర్శించటం మంచిది కాదని ఆమె గ్రహించి తనని తనే సముదాయించుకుంది. కాని ఏలాగయినా ఆ చింపని కవరు విషయం అడగాలనే కుతూహలం మాత్రం తగ్గలేదు.

"చాలా వుత్తరాలే వచ్చినట్టున్నాయ్!—" అంది ముభావంగా.

"ఆఁ!—" అన్నాడు సూర్యం—ఆమెకంటె స్థిమితంగా.

"ఎవరి దగ్గర్నుంచో?—" అంటూ అదోక మోస్తరుగా ప్రశ్నించింది.

"ఏముంది వాళ్ళ దగ్గరనుంచే— స్నేహితులు, అప్పులవాళ్ళు వ్రాశారు—" అన్నాడు.

"ఓహో!—అలాగా!—"

"ఆఁ!—మరే!—"

"అయితే అన్నీ స్నేహితుల దగ్గరనుంచేనా?—" అని మళ్ళీ రెట్టించింది.

"అన్నమాటే!—" అన్నాడు అవసరమైనంత వరకు సూటిగా జవాబిస్తూ.

ఈ ధోరణి చూస్తే సరోజకు చిరాకు వేస్తోంది. ఎందుకతను ఆ కవరు చింపలేదో తనకి అర్థంకాలేదు. అది ఎవరు వ్రాశారో సరిగా తెలియదు. దస్తూరీ సరిగా చూసి పోల్చుకుందామనుకునేలోగా దాచేశాడు. తను ఎన్నివిధాల అడిగినా చెప్పటంలేదు. తెలిసినా ఆ మాట తప్పించి మిగిలినవన్నీ చెప్తున్నాడు. తను నోరు తెరచి అడిగినా కాని చెప్పకపోవటాన్ని తను సహించలేకపోయింది. అంతకంటె తనకి మరో పరాభవమేమీ అక్కర్లేదనుకుంది—ఏమయినా కార్యసాధనకి కోపం అడ్డు వస్తుందని గ్రహించి నిగ్రహించుకుని శాంతంగానే అడిగింది!

"మరి అన్నీ పూర్తిగా చదువుకోలేదేం?—" అని అడిగింది అప్పుడైనా చెప్పకపోతాడా?—అని.

"చదవకేం?—చదివాను—అన్నీ పూర్తిగా చదివాను—" అన్నాడు పేపరు చూస్తూ.

"అన్నీ!—" అని రెట్టించింది.

"అ—న్నీ—!—" అన్నాడు సూర్యం.

"అయితే సరే!—విశేషాలేం లేవుకదా?—" అని అడిగింది—ఇప్పుడయినా ఆ కవరు తీస్తాడేమోనని.

"అబ్బే! ఏమీ లేవు—అన్నీ మామూలే!—" అన్నాడు చాలా శాంతంగా.

ఎన్ని విధాలుగా అడిగినా ఆ కవరు ప్రస్తావనే లేకుండా కాలక్షేపం చేస్తున్న సూర్యాన్ని చూస్తే సరోజకి చాలా కోపం వచ్చింది. కాని ఆ సమయంలో తన కోపాన్నంతనీ ప్రదర్శిస్తే తనకే నష్టం. ఆ వుత్తరం తనకి సంబంధించినదే! తనకి కావలసినదే! కనకనే అది చింపకుండా దాచివేశాడు. అలాంటప్పుడు తను తొందరపడి కోపాన్ని బయటపెడితే అసలే దాచివేస్తాడు. తనకి ఆత్రుత హెచ్చినకొలదీ అతను తనని అలాగ బాధపెడుతూనే వుంటాడు. అందుచేత తను ఏదయినా మాయోపాయంచేత అతనికి తెలియకుండా ఆ వుత్తరం ఆమాకీ తియ్యాలని సంకల్పించింది సరోజ.

చేతిలో లేసు వున్నట్టుండి ప్రక్కగా పెట్టి "మా శారా! మరిచేపోయాను! పోనీ మీరయినా అడక్కూడదూ—మరీ అంత వంటు కాకపోతేనూ!" అంటూ లేచింది.

"ఏమిటది?—" అన్నాడు సూర్యం.

"అనుకుంటూనే మరిచిపోయాను—భోజనమవటంతోటే తమలపాకులు తెద్దామనుకున్నాను. అంతలోనే ఈ ధోరణిపడి ఎద్దాను. మీరయినా అడగరాయిరి!—"

"పోనీలే! ఇప్పుడేం?—" అన్నాడు సూర్యం సరోజ వంక కొంటెగా చూస్తూ.

"అదేమిటి! భోజనమయిన వెంటనే అయితేనే తాంబూలంగాని, లేకపోతే ఆ తర్వాత ఎప్పుడో ఎందుకు—అనవసరంగాను?—" అంటూ లోపలికి వెళ్ళింది.

ఆమెకేసి ఒక్కసారి చూసి మళ్ళీ తన దృష్టిని పేపరు వైపుకి మళ్ళించాడు సూర్యం.

అంతలోనే ఆకులూ, వక్కా, సున్నం పట్టుకువచ్చి అతని ప్రక్కనే చాప పరుచుకుని కూచున్న సరోజ ఆకులకి సున్నం రాస్తూ "నేను మరిచిపోయాననుకోండి!—పోనీ మీరైనా కాస్త జ్ఞాపకం చెయ్యకూడదూ? ఇవాళే మరిచిపోతే అంతేనా ఏమిటి?—" అంది.

"ఏమిటో విశేషం?—ఇవాళ ఇంత శ్రద్ధ చూపెడుతున్నావ్—నా విషయంలో?— అందులోనూ తాంబూలం విషయం—" అన్నాడు సూర్యం.

"అంటే నే నిన్నాళ్ళనుంచి మీ విషయమేమీ శ్రద్ధ వహించటం లేదనా—మీ రనేది?—"

"అబ్బే! అలాగ కాదు—ఇవాళ ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తున్నావని!—"

"మీతో ఇదే చిక్కు—శ్రద్ధగా అన్నీ అమరిస్తే దాని కేదో లేనిపోని కారణాలు కల్పిస్తారు—చెయ్యకపోతే చెయ్యలేదంటారు—మీతో ఏమయినా బాధే!"

"అహా! అది కాదు! ఎప్పుడూ లేనంత శ్రద్ధ ఇవాళ ఎందుకొచ్చిందా—అని!—పైగా, ఒక్కొక్క రోజున నేనే నోరు తెరచి అడిగినాగాని క్షణానికి తీరిక వుండదే?—ఎటువంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా చేతిలోని లేసు వదలటం కలలోకూడా జరగదే!—అలాంటిది ఇవాళ, నేను ఆ స్మరణయినా చెయ్యకుండానే, చేతిలో వున్న లేసునని వున్నపళంగా వదిలేసి, చెయ్యటం చూస్తే నిజంగానే నాకు ఆశ్చర్యం కలిగింది చెప్పకపోవటమేం?—" అన్నాడు సూర్యం.

సూర్యం ఈ మాటలు అంటూంటే సరోజ ముఖంలో వింత వింత భావాలు బయటపడ్డాయి. తను ఏలాగయినా అతనిని మభ్యపెట్టి తనకి కావలసిన విషయం అతని దగ్గర బయటకి లాగాలని బాగా ఆలోచించి ఒక పథకం వేసింది. దాని ప్రకారం ప్రవర్తించాలనుకుని వెళ్ళి తమలపాకులు వగైరాలు తెచ్చేసరికి అప్పుడే అతను తన పథకాన్నంతనీ పసిగట్టి, తనకి ఎదురు తిప్పాడు కథని—తను ఇప్పుడు పూర్తిగా ఏటూగాని స్థితిలో పడిపోయింది. దొంగతనంచేసి దొరికినట్టుగా అయింది. అయితే ఈ బాధ ముఖంలో వ్యక్తంకాకుండా వుండేటందుకు బాగా ప్రయత్నించింది. కాని సూర్యం దృష్టులనుంచి తను తప్పలేదు.

"నన్నేంఅనిగాని, బాగా పని ఎక్కువయితే తప్ప, మామూలు రోజుల్లో ఎప్పుడు ఇవ్వలేదండీ?—తమలపాకులు?—" అని అడిగింది.

"పోనీలే! అవన్నీ వదిలెయ్యి! మనకెందుకు?—ఇప్పుడు ఆ చర్చలన్నీ ఎందుకు— అనవసరం—

తీగ కదిపితుంటే అక్కడనుంచి డొంకంతా కదులుతుంది—" అన్నాడు.

"అదేమిటి?—అలాగంటారు—సరిగ్గా చెప్పండి! అప్పుడికి నేనేదో మహాపరాధం చేసినట్లు, మీరు గనక ఎంతో ఉదారంగా క్షమించినట్లు మాట్లాడుతారేం? ఉన్నదేదో చెప్పరాదూ?—" అలా అంటున్నప్పుడు సరోజ కోపంగానే అంది.

"ఆ!—ఎందుకు లెద్దూ?—అసలే కోపంగా ఉన్నావు—అన్నీ చెప్తే ఇంకా పెరిగిపోతుంది నీ కోపం—" చాలా స్థిమితంగా అన్నాడు సూర్యం.

"నే చెప్పమంటున్నానుగా!—మీకేం చెప్పటానికి?

"ఊ!—చెప్పమన్నావా?—నిజంగానే!"

"ఆ!- నిజంగానే!—నిజంగా కాకపోతే అబద్ధంగా చెప్పమంటానా మిమ్మల్ని? విన్నా భయమా?—నాకేం భయంలేదు—ఆ మాటలకొస్తే మీకే భయం—చెప్పటానికి—అసలు చెప్పేందుకేనా ఏమైనా వుందన్నా?" అంది ఛాలెంజి చేస్తున్నట్లు.

"అయితే చెప్పెయ్యమంటావ్?—" అని వాలు కుర్చీలో పడుకునివున్న వాడల్లా లేచి కూచున్నాడు సూర్యం—

"ఊఁ!—" అంది సరోజ మూతి ముడిచి తీయగా—కాని తీరా అనేశాక నొచ్చుకుంది—ఎందుకు అన్నానా? అని—సూర్యం కుర్చీలో కూచునేసరికి అతని జేబులోంచి ఇంతవరకూ చింపని కవరు తొంగిచూడటం మొదలుపెట్టింది. అంతవరకూ ఉద్రేకంతో మాట్లాడుతున్న సరోజ ఆ కవరు చూడగానే ఉద్రేకం వదిలి, తెలివి తెచ్చుకుని, తొందరపాటు కొంచెం తగ్గించుకుంది. తను ఎలాగయినా కార్యాన్ని సాధించే ప్రయత్నం చెయ్యాలిగాని, అనవసరంగా చిన్న చిన్న విషయాల్లో ఆవేశపడి అసలు సంగతి మరిచిపోకూడదని నిశ్చయించుకుని "పోనీండిగాని, అది అలాగుంటే వదిలెయ్యండి - ఇక- ముందు ఈ ఆకులు వేసుకోండి!—"అంది. సున్నంరాసిన ఆకులను సూర్యంచేతి కిచ్చింది.

ఆమె పరిస్థితిని క్షణం క్షణం పరిశీలిస్తున్న సూర్యం, చిన్న చిరునవ్వు నవ్వి అయితే సరే! అలాగే కానీ!...నువ్వే వదిలేస్తే—నాకేం?—నే నసలు ముందే వదిలేస్తాను...నా కసలు బాధలేదు— అందుకనేగా నిన్ను ముందు అడిగాను— చెప్పనా? వద్దా?—అని అన్నాడు.

ఈ చివరి మాటకి వెంటనే జవాబు చెప్పాలనిపించింది గాని, అంతలో తిరిగి తొందర పడటం మంచిది కాదని తమాయించుకొంది సరోజ.

తన మాటకి తప్పకుండా సరోజ జవాబు చెబుతుందనుకున్నాడు సూర్యం. కాని ఏమీ మాట్లాడకుండా ఆకులకు సున్నం రాస్తూ కూర్చున్న సరోజని చూస్తే పెద్ద నవ్వు వచ్చింది, పైకి నవ్వాడతను.

సరోజకి ఉడుకుమోతుతనం వచ్చింది. "అప్పన్లండి! మీకు నన్ను చూస్తేనే నవ్వులాట మరి! —నేను ఏం చేసినా అయ్యవారి దృష్టిలో తప్పే! మే మేమన్నా తమంత తెలివైన వాళ్ళం గనకనా— అన్నీ సరిగ్గా చేస్తూ ఎవరిచేతా మాట పడకుండా వుండేందుకు?—" అంది.

"అదుగో అలాంటి మాటలంటే నే నేమీ చెప్పను గోను— ఏమాటకి ఆ మాటే చెప్పుకోవాలి!— నీ తెలివితేటల్లో నాకు సంపూర్ణమైన విశ్వాసం వుంది...నువ్వు ఈ విషయంలో ఏ విధమైన అనుమానాలు పెట్టుకో నక్కరలేదు—" అన్నాడు సూర్యం.

"ఆ!—నాకు తెలివుందా ఏమిటి?—మీరు ఏదో స్తుతి మాటలు, మీరూను—మీరు మాటవరసకి అన్నంతమాత్రంచేతనే నేనేమీ ఉబ్బి తబ్బిబ్బయిపోను—అయినా నా తెలివి తేటలతో మీకేంపని?- - మీకు కొలదంత తెలివి వుంది—చాలు—"అంది చాలా కోపంగా.

"అదే పొరబాటు!—నీ తెలివితేటలతో సరిపోన్నా వాణ్ణి నేను కాక పోతే ఇంకెవరు?—అసలు నీ వెవ్వారు—శాస్త్రకారుడు? భార్య భర్తకి వ్యవహారాల్లోను, వ్యాపారాల్లోను మంత్రిగా సంచరిస్తూ సలహాలివ్వాలని, ఆ సలహాలన్నీ భర్తకి శిరోధార్యాలన్న విషయం ప్రతి భర్త గుర్తించాలని చెప్పలేదా?—నాకు ఇది తెలియదనా?— కాక అప్పుడే మరచి పోయాననా?—నీ అభిప్రాయం?—" అని అడిగాడు సూర్యం.

"అయ్యో!—మాటలు నేర్చిన వారు— మీకు మాటలకేం లోటు?—మాటలు మాడబోతే కోటలు దాటతాయి? క్రియకి వచ్చే సరికి మాత్రం ఏమీ ఉండదు—భార్య భర్తకి మంత్రి అని, ఆమె చెప్పేది ఆయనగారు విని తీరాలని పెద్ద కబుర్లు బోలెడు చెప్తారుగాని, ఇందాకటి నుంచి జేబులోదాచి వుంచిన ఉత్తరాన్ని గురించి మాట మాత్రమేనా చెప్పారా? నేను ఇందాకటి నుంచి ఇన్నివిధాల అడుగుతుంటేనే చెప్ప లేదే!—ఇక నేను అడక్కముందే మీరు నాకు చెప్పటం, నేను వినటం, దానిమీద నా అభిప్రాయాన్ని చెప్పటం, అది విని మీరు ఆచరించటం—ఇవన్నీ కలలోనైనా జరిగేవేనా?—ఏమిటో—చాదస్తం దాల్చిగాని!—" అంది.

ఆ ఆవేశంలో అయితే ఏదో అనేసిందిగాని, తీరా అన్నతరువాత తను వేసుకున్న ప్లానంతా పాడయిపోయినట్టు, తాను ఓడిపోయి అతనే గెల్చినట్టు బాధపడింది. ఎలాగయినా మాటల్లో పెట్టి అతని చేతనే ఆ ఉత్తరం బయట పెట్టించాలని నిశ్చయంతో ప్రారంభించిన తను చివరికి అతను అన్న మాటలకి అనవసరంగా ఆవేశపడి, తన నిశ్చయాన్ని గురించి అడిగేసింది. అదే అతని నీతో ఉన్న బాధ!—అనుకుంది.

"అరె!— అదా—అసలు సంగతి?— అలా చెప్పు దీనికేనా ఇంత గొడవ చేశావు? ఆ మాట మాటేగానే అడిగేస్తే వదిలిపోయేది కదా?— ఇంత యాతన బడ్డావెందుకు?—విచిత్రం!— ఎప్పుడూ లేనిది ఇవాళ ఇంత ఆపేక్ష, ఇంత శ్రద్ధ వచ్చింది?—అని ఆలోచిస్తాను నేను— నాకేం తెలుస్తుంది—అసలు కథ యిదని?— అందుకే అన్నారు :'మనిషి కడుపులో మాయ, గుర్రం కడుపులో గుట్టు అని—"అంటూ ఆమె అందించిన తమలపాకుల నందుకుంటూ కుర్చీలో పడుకున్నాడు.

"నే నేమో ఒక్కటి అడిగితే మరి అంటావే గాని, పోనీ నేను అడిగా కంటూ చెప్పరా—ఆ ఉత్తరం ఏమిటో?— అదే మరి మీ కున్నది?—"

"ఏమి టది?—మాట అనటానికేనా సరి అంటూ ఉండక్కర్లేదా ఏమిటి?— నేను?—అసలు నువ్వు నన్ను అడిగిందేది?— చెప్పనివ్వక లేదే?— అన్నీ నీకు తొందరే నాతో?—"

"అంతే లెండి!—అంతేగాని మీరుగా ఏమీ చెప్పరు?"

"అసలు నువ్వు చెప్పనిస్తేనా?—"

"చెప్పాలని మీకు అభిప్రాయమేలేందే?—"

"ఉంది! లేదో!—కాస్త ఓపికపట్టి చూడ రాదూ?—"

"ఇంకా ఎంత ఓపిక?—ఇందాకటి నుంచి బోలెడంత ఓపిక పట్టాను?—"

"కబుర్లు!—నేను నగానా చెప్పిన క్షణం నుంచి ఒకటే తొందరావె!- గనక నేను చూసేందుకు, చెప్పేందుకు వ్యవధి ఏదీ?—పైగా ఓపికపట్టా నంటావ్?—"

"చాల్లెండి! ఇంకా ఎంత ఓపిక మహానుభావా! ఇప్పటికి అరగంట నుంచి అడిగినా దిక్కూ, మొక్కూ లేకపోయె! ఇంకొన్ని ఏదరు ఓపికపట్టగలరు?—"

"అంతేగాని నువ్వు ఊరుకోవు—పోనీ చెప్తానన్నా, చెప్పకపోదునా—ఒక్క క్షణం ఊరుకుంటే!—"

"మళ్ళీ అదేమాట!— మరి చాలా సేపు ఊరుకున్నాక కాదటండీ -నేను మిమ్మల్ని అడుగుతా?— హయ్యో—రామా! ఇలా బాధ పెడతారేమండి?— ఇది సిరేటున్న ధర్మంగా వుందా?—"అంతకంతకీ పెరిగిపోతున్న కోపాన్ని, బాధని వ్యక్తం చెయ్యకుండా వుండలేకపోయింది సరోజ—ఆమె ముఖం కందగడ్డ లాగ తయారయింది.

సరోజకి కోపం పెరుగుతున్నకొద్దీ సూర్యానికి స్థిమితం పెరిగింది. సరోజ కోపం మరింతగావటానికి ఇదొక కారణం అయింది.

"అంతేగాని మీరు మాత్రం చెప్పరన్నమాటేనా?" అని మళ్ళా నిముగ్గా రెట్టించింది.

"ఆ తొందరే నీకు తగ్గలేదు. నీ మాటేగాని, నన్ను మాట్లాడనియ్యవు—జవాబు చెప్పేందుకేనా నాకు వ్యవధి ఏదీ?—" అన్నాడు.

"ఇక నేను మాట్లాడనుగాని, మీరే మాట్లాడండి మహాప్రభూ!—అయినా ఇంకా అనవసరంగా మాటలెందుకుగాని, అసలు సంగతి చెప్పరాదూ?—"

"ఏదీ?—నేను మాత్రం చూశానా—వింటున్నానా? వచ్చిన కవరు వచ్చినట్టే వుంది!—ఇంకా ఎంతేనైనా చింపలేదు—"

"మరి చదవకుండా ఎందుకు దాచుకున్నారండీ? నన్ను ఏడిపించటానికేనా?—"

"అన్నీ అలాగ అనుకుంటూ వుండాలా? నువ్వు అనుమానాలు [illegible] అంతమాత్రానికే నువ్వు [illegible] ఎందుకు?—"

'ఇలా అంటారేమిటి?—అది మా నాన్నగారు వ్రాసిన ఉత్తరం కాదుటండీ?—మీకు సంబంధించి వచ్చింది మీకు ఎలా తెలుసు?—అని అడుగుతారేమిటి? పోనీ ఆ మాత్రం తెలియదా మీ అభిప్రాయం?—మీరు అది చదివేస్తుంటే అనుకున్నాను—సరే!—ఇప్పుడు కవరుమీది దస్తూరీ చూస్తే పూర్తిగా తెలుస్తోంది—మంచివారే!—ఇంకా అనుమానంగానైతే ఇంకా అడిగేద్దాం!—" అంది

'అయితే చూద్దాం—ఏమని వ్రాశారో?—ఏమిటో కథ!—" అంటూ కవరు నించి లోపలి ఉత్తరాన్ని తీశాడు సూర్యం.

సరోజ లేచి అతని వెనక్కి వెళ్ళబోయింది. "అప్పు! అప్పు! [illegible]!—నువ్వు చదవకు!—నేను చెప్తానుగా!—" అంటూ ఉత్తరం చదివాడు సూర్యం.

"అయితే ఇప్పుడు చెప్పు!—ఇది మీ నాన్నగారు వ్రాసిందే!—అంతవరకూ నిజమే! నాకిది ఏం వ్రాశారో కూడా చెప్పేసెయ్!—చూద్దాం! నీ జ్యోతిష్యం!"

'ఇదీ బాగానే వుంది—సరసు!—నాకు జ్యోతిష్యం ఏమిటండీ!—దస్తూరీనిబట్టి చెప్పవలెనంటూ ఉండా!"

"సరి, ఊహించి చెప్పు—"

"మీరు చదివారుగా!—ఇక నా ఊహ దేనికి?"

"అయితేనేం? నేను అడిగానుగా చెప్పు—"

"ఆ!—ఏముంది?—పెద్ద సంక్రాంతికాదూ? అందుకని అమ్మాయిని, అల్లుడుగారిని పండక్కి అక్కడికి రమ్మని వ్రాసి వుంటారు—ఇంతకంటే ఏముంటుంది?"

"కరెక్ట్!....భలేవా! ఎంత బాగా చెప్పావో! సరిగ్గా ఉత్తరం చదివినట్టుగా చెప్పేశావ్!... అందుకే నే నంటూవుంటాను—నీ అంత తెలివైన అమ్మాయిని నేను ఇంతవరకూ చూడలేదని!...."

"సా...రే...మళ్ళా ఇదిమొదలు పెట్టారా?.... మీరేంగాని, నన్ను ఎలాగైనా పొగడవచ్చు, ముందు ఆ ఉత్తరంలో విశేషాలు చెప్పుదురూ!..."

"నేను చెపితే నిజం చెప్పలేదని నీకు అనుమానం!... ఇదుగో ఉత్తరం! నువ్వే చదువుకో!..." అని ఆ ఉత్తరాన్ని సరోజ కిచ్చాడు.

ఎలాగైతేనేం, చిట్టచివరకి ఆ ఉత్తరం తీసుకోగలిగినందుకు సంతోషించింది సరోజ. ఎంతో ఆత్రంగా ఒకసారికి రెండుసార్లు చదివింది. ఆమె ముఖంనిండా కాంతిరేఖలు ప్రస్ఫుటంగా కనిపించాయి.

ఆ సంతోషంలో ఇంతవరకూ జరిగిన విషయాలూ, అనుకున్న మాటలూ అన్నీ మరిచిపోయి "ఏమండీ! మరి ఎప్పుడు బయలుదేరదాం?..." అంది సరోజ.

"ఎక్కడికి?..." అన్నాడు సూర్యం ఏమీ ఎరగనట్టు.

"అదేమిటండీ! అలాగ అడుగుతారు?...మా నాన్నగారు మనని రమ్మని వ్రాశారుగా!...ఎప్పుడు బయలుదేరి వెడదాం?"

"ఊఁ!.." అన్నాడు—ఏదో పరధ్యానంగా వున్నట్టు. సరోజమాత్రం తనధోరణిని తను చెప్పుకుపోతూనే వుంది: "అసలే పెద్దపండుగ!..పైగా మనం పెళ్ళై చాలా రోజులయింది. మావాళ్ళ నందరినీ ఒకసారి చూసిరావచ్చు..ఏమంటారు?.." అంది. అంతవరకూ సూర్యం ముఖంలోకి ఆమె చూడలేదు. చివరి మాట అని అతని ముఖంలోకి చూసేసరికి అతను తనమాటలు శ్రద్ధగా వింటున్నట్టు లేదు. ఇంతసేపటినుంచి తను అంత ఆత్రంగా మాట్లాడుతూఉండగా అతను అదేమీ పట్టించుకోనట్టుగా కాలక్షేపం చెయ్యటం చూస్తే చాలా కోపం, చిరాకు వచ్చాయి సరోజకి. కాని తనకి వచ్చిన కోపాన్నంతా ఇప్పుడే ప్రదర్శిస్తే ముందు తనకి కావలసిన పని ఆగిపోవచ్చు నని భయపడి లోపలే దిగమింగుకుంది.

"ఏమండీ?..." అంది సరోజ—ఎలాగంటూ ఉత్సాహాన్ని ప్రకటించాలని.

"ఆఁ!..." అని ఉలిక్కిపడి లేచాడు. "చెప్పిన దొక్కటీ మీరు వినలేదన్న మాట!.."

"వినకేం? విన్నానుగాని, అంత స్పష్టంగా గుర్తు లేదు..."

"పోనీ ఇప్పుడేనా వింటారా!—మళ్ళా చెప్తాను.." పొడుగాటి ఉపోద్ఘాతానికి స్వస్తిచెప్పి, రాజీ సూత్రాన్ని అవలంబించింది సరోజ.

ఇంక అంతకంటే చిరాకు తెప్పించటం అతనికి ఇష్టం లేకపోయింది. "సరే! చెప్పు! ఈసారి బాగా వింటాను.." అన్నాడు

"అది కాదండీ! మనం పండక్కి ఎప్పుడు బయలు దేరుదామని అడుగుతున్నాను ..ఎల్లుండేగా పండుగ! అందుకని!..." అని మళ్ళీ అడిగింది సరోజ.

"ఏమిటీ? పండగ ఎప్పుడన్నావ్?..."

"ఎల్లుండి కాదండీ?..."

"ఎల్లుండేనా?..."

"ఊఁ!...ఎల్లుండే!...రేపు లేదు ఎల్లుండే కదా భోగిపండుగ!..."

"ఓహో!...."

"మరి మనం ఎప్పుడు బయలుదేరుదామని అడుగుతున్నా....."

"ఊఁ!. .మరే!. ."

"మరే ఏమిటండీ?...."

"అదే!...నువ్వు అడుగుతున్నావుగా!.."

"మరి మీ రేమంటారు?...."

"నేనా?...."

"ఊఁ!...."

"బాగానే వుంది...."

"ఏమిటి? ..."

"నీ ప్రశ్న ..."

"మీ జవాబేమిటి?...."

"జవాబు కేముంది?...అలాగే—వెడదాం"

"సరే!...ఎప్పుడు?..."

"నీ యిష్టం...."

"నిజమేనా?...."

"అహా!. "

"అయితే రేపే బయలుదేరుదాం!..."

"రేపే!...."

"అప్పుడే!...."

"మరి రేపు మంచిది కాదే!..."

సూర్యం ఈ మాట అనేసరికి అంతవరకూ సుముఖంగా వున్న వ్యవహారం వ్యతిరేకంగా మారినట్టు బాధ పడింది సరోజ. "ఎలాగ మరి?.. రేపేమో మంచిది కాదంటూ ఉండిరి!...ఎల్లుండయితే బాగా ఆలస్యమయిపోతుందాయె!...ఇంకెలాగ?.. ." పోనీ, ఇవాళే వెళ్ళిపోదామండీ!—ఇవాళ మంచిదే నన్నారు కదా!.." అంది తటుక్కుమంటూ ఒక అద్భుతమైన ఆలోచన తనకు సులక తట్టిందన్నట్టు గర్వంగా చూస్తూ.

"ఇవాళ మంచిదే ననుకో..." అంటూ నసిగాడు సూర్యం.

"మంచి దయినప్పుడు ఇంకా ఆలోచనేమిటండీ?.." ఎంతో ఉత్సాహంగా అంది సరోజ...

"అదికాదు.. మరి ఇప్పు డనుకున్నాం—ఇప్పుడే వీలవుతుందా?—వెళ్ళేందుకు?...ప్రయాణం మనేసరికి ఎన్ని చూసుకోవాలి?...ఎన్ని కావాలి?...అవేమీ లేకుండా అనుకున్నప్పుడల్లా ప్రయాణం కావటానికి వీలవుతుందా?" అన్నాడు చాలా తాపీగా.

"మీకు మరీ చోద్యం...పండక్కి వెళ్ళి వచ్చేందుకు నే...ద్ద...ఏమంత తయారవాలి?...మీ కేమిటి ఇప్పుడు బయలుదేరేందుకు—అభ్యంతరం?.. "

"అంటే నా ఒక్కడికే అభ్యంతరం అని కాదనుకో!. మనిద్దరికీ కూడా ఇంత అప్పటికప్పుడు ప్రయాణంకావటం సాధ్యపడదని అన్నాను...."

"నా కేమీ అభ్యంతరం లేదండోయ్!...ఇప్పుడే చెప్పేస్తున్నాను...అఁ!...మూడు నిమిషాల్లో నేను రెడీ!...ఉన్న అభ్యంతరం ఏదయినా మీదే కావాలిగాని, నాదిమాత్రం కాదు..."

"మనవాళ్ళు వాళ్ళింటికి ఈ రాత్రి ఇద్దరం భోజనానికి వస్తామని చెప్పామా?..."

"చెప్పా మనుకోండి. ఆయన వచ్చి మనని పిలిచే వేళకి ఈ ఉత్తరం రాలేదు. అందుచేత అప్పుడు అలాగ చెప్పాం...కాని ఇప్పుడు వీలు లేకపోయింది గనక ఇలాగ అవసరమైన పని వచ్చిందని చెప్తేసరి.. కొస్త ముందుగానే కబురుచేస్తే ఏం బాధ వుండదు. ఆయన కూడా ఏమీ అనుకోరు..."

"కాని మాటిచ్చి అలా చేస్తే బాగుంటుందా?"

"అవసరం గనక...లేకపోతే అలాగచేస్తామా ఏమిటి"

"అయితేమాత్రం బాగుంటుందా—అని?—"

"ఇది మరీ బావుంది. అనవి మారిన ధర్మాల, మొదలు పెద్ద నేరం వుంటుందా?"

"ఉండదనుకో! కాని పెద్దమనిషితో వ్యవహారం కదా అని!..."

(మిగత 62 వ పేజీలో)

(18 వ పేజీ తరువాయి)

"ఏమండోయ్! ఎందుకొచ్చినది ఇదంతా?... మీకు అసలు పండగకి మా ఇంటికి రావటం ఇష్ట ముందా? లేదా?—చెప్పండి! ..."

"అదుగో అప్పుడే ఆగ్రహం, విసుగు వచ్చేశాయి... ఎంత అప్యాయంగా గాని శుభ్రంగా నవ్వుతూ మాట్లాడుతుండగానే ఇట్టే వస్తుంది కోపం... ఎవ్వరికీ లేనిది నీకు పిలిస్తే పలుకుతుంది కోపం... అసలు నీ పేరే కోపంగా! .." అన్నాడు నవ్వుతూ.

"ఇవ్వాటికీ ఏదేనా ఒక్క మాట నేను అనేసరికి నాకు కోపం పిలిస్తే పలుకుతుందంటూ. ఎవరికీ కోపం లేదు... ఎంత ఎక్కువైనా మీకంటే ఎక్కువ కోపం లేదులెండి నాకు..." అంది సరోజ.

"నాకానా?..అదే నీలో నాకు నచ్చింది కోపం లేకపోవటంలో కూడా బోలెడంత కోపొచ్చి ప్రదర్శించ గలవు..అది సరే!...పోనీ నే వచ్చానని కాకపోతే, నువ్వయినా ఆలోచించవద్దా—అనుకున్నప్పుడే ప్రయాణం కావటానికి ఎన్ని అడ్డంకులో!...సుబ్బారావుకయితే ఎలాగో ఒకలాగు నచ్చచెప్పి వనుకో! ...మరి చాకలి బట్టలింకా తేలేదుగదా— ఎలాగ?...పాపం నువ్వు అక్కడికి వెడితే చాలా ఇబ్బంది పడిపోవూ? ..." అని అడిగాడు సూర్యం.

సరోజ కొంచెం ఆలోచనలోపడింది. కాని వెంటనే తేరుకుంది: "నిజమే! నేను ఆ మాటే మరచి పోయాను...కాని దీనివల్లం ప్రయాణం ఆగుతుందా? ఉన్నవాటితోటే వెళ్ళిపోవచ్చు..."

"కాని చాకలిదగ్గర నీ బట్టలు చాలా వున్నాయి కదా, మరి నీకు కష్టంకాదూ?..." అని ప్రశ్న వేశాడు సూర్యం.

"పోనిద్దురూ...ఏం చేస్తాం? .. ఉన్నవాటితోనే సదుపుకుంటాను ఈసారికి—" అంది సరోజ.

"ఉన్నవి చాలుతాయా?..." అని అడిగాడతను.

"చాలక చేసేదేమిటి?...సరిపెట్టుకుంటే సరి!... అన్నీ చాలుతాయి....అందులో వుంది !...."

"అంతేనా?...."

"అంతేమరి !.. మనలోనే వుంది ... సరిపెట్టుకో గలిగితే—ఉన్నంతలో..."

"అయితే మీ పుట్టింటనుంచి ఇక్కడికి వచ్చేనాడు చాకలి బట్టలు లేకపోవటం నువ్వు ఇక్కడికి రాలేకపోవ టానికి ఒక కారణంగా చెప్పావు..." అని అడిగాడు.

అనుకోకుండా సూర్యం ఈ ప్రశ్న వేసేసరికి సరోజ కొంచెం బిత్తరపోయింది...ఏం జవాబు చెప్పాలో తోచక క్షణంసేపు మాట్లాడలేదు.

"అప్పు డలా అన్నావుకాదూ?... " అని మళ్ళీ అడిగాడు సూర్యం.

"అవును...నిజంగానే ఆవాళ చాకలి బట్టలుతేలేదు. మరి బట్టలన్నీ అక్కడే పెట్టి ఇక్కడకు వస్తే ఎలాగ చెప్పండి?..." అంది అదోక మొహ్మాటంగా.

"అప్పే నువ్వు అబద్ధం చెప్పావని నే ననలేదు... అప్పటిలాగే ఇప్పుడుకూడా నీ బట్టలన్నీ చాకలి దగ్గరే ఉన్నాయిగదా— ఇప్పుడుమాత్రం ఎలాగ పిలవటం వన్నావు.?—అని అడిగాను..." అన్నాడు సూర్యం.

"అంటే అప్పటికీ, ఇప్పటికీ తేడా లేదంటావా- అన్నీ అలాగ అంటారుగాని—" అంది సరోజ.

"అయ్యో! లేకపోవటమేం? బోలెడంత తేడా వుంది ..అసలు వున్నదే తేడా?.. అప్పుడు పుట్టినింటి నుంచి అత్తవారింటికి రావటం—కనక అన్నీ అడ్డం కులే! అన్నీ అభ్యంతరాలే!.. ఇప్పుడు అత్తవారింటి నుంచి పుట్టింటికి ప్రయాణం కనక ఏ అడ్డం తరమూ లేదు. క్షణంలో ప్రయాణం చెయ్యటానికి తయారవుతారు అన్నీ సర్దుకు పోగలరు ..ఏ లే పోయినా గాని కాలక్షేపం చెయ్యగలరు ." అన్నా- సూర్యం.

"ఊ!..మ..రే..!...." అంది సరోజ మూతి పెట్టి ఎవ్వో నవ్వునా అణచుకొంటూ.

"నువ్వే అని కాదు...ఆడవాళ్ళంతా అంతే!..." అన్నాడు సూర్యం.

"ఈ మాట నాకేల వినిపించి నవ్వు తెప్పటానికా— ఇంతవరకూ ఏమి అర్థమంతాను? . మంచివారే నోరెత్తానికి. ." అంది సరోజ.

"ఓహో! . నాకు అనుమానం వచ్చి అడిగాను— అంతే!...కాని ఎంత ఆశ్చర్యమో మాశాస్త్రం! పుట్టింటికి ప్రయాణమయితే ఇట్టే తెమల గలిగి ఆడది అత్తవారింటికి ప్రయాణమయితే ఎంతసేప టికీ తెమలలేదు. ఈ ధర్మ సూక్ష్మం తెలుసుకున్నావురా!— ఎంత తమాషాగా వుందో!..." అన్నాడు సూర్యం—తననే ఉద్దేశించి.

"చాల్లెండి! మీవన్నీ మరీ వింతలు, చోద్యాలూను! మాశాలా!—ఇలాగ ఈ మాటల్లో పెట్టి ఆలస్యం చేస్తున్నారు.—అసలు సంగతి తేల్చుకుంటాను. . ఇదేమన్నా ధర్మంగా వుందా?..." అని అడిగింది సరోజ. —సూర్యం చేస్తున్న మోసం కనిపెట్టేసి నందుకు గర్వంగా చూస్తూ.

"నే నేమీ ఆలస్యం చెయ్యటం లేదు. ఆలోచిస్తు న్నాను...ఉన్న సంగతి ఇదిగో అన్న..." అన్నాడు సూర్యం.

"చెప్పండి! ఎట్టాగ నాకు ఆదివారానికి అలాగుంటుంది. దానికి మీరు అంత తర్జనభర్జన చేస్తే ఎలాగ?..." అంది.

"మరి అలా తొందరపడితే లా! అంతేగాని ఏవేవో చెప్పి చాకలి కారణాలు చెప్పి వేయటం" అన్నాడు

"సరే! ఒప్పుకున్నానుగా! ఇక చెప్పండి ." ఎలాగయినా కార్యం సాధించటమే ప్రధానంగా పెట్టుకుంది సరోజ...

'అయితే చాకలిదగ్గర బట్టలు రాకపోయినా ఫరవా లేదంటావ్.. అంతేనా!"

"ఊ! ."

'అక్కడ ఏవన్నా అవసరాలు—మరి ?"

'మీ ఇష్టం.. ఏమైనా సర్దుకుపోతాను అన్నాళ్ళు "

"అది కాదు...నువ్వు చెప్పు..."

"అంటే పండగలు, ఆ తర్వాత నోములు, వ్రతాలు, తరవాత వారం పదిరోజులు. మొత్తం సుమారుగా ఒక నెలరోజుల దాకానే!"

"అవునా! అలాంటప్పుడు ఈ కొన్ని బట్టలు చాలుతాయా? .."

"ఎక్కువ లవే ఎక్కడ? నేను సర్దుకుంటా నన్నా నుగా? . ఇంకా ఎందుకు?.. చాలకపోతే మా వాళ్ళవి కట్టుకుంటాను...సరా!..."

"నీ వన్నీ దాచుకుని మీ వాళ్ళవి కట్టుకుంటానంటే వాళ్ళమాత్రం ఇస్తారా?..."

"ఎందు కివ్వరు?..."


"ఎందు కిస్తారు? . నీకువచ్చేసే వాళ్ళ బట్టలంటే వాళ్ళకి మాత్రం శ్రద్ధ వుండదా? "

"లేకపోతే చాకలి తెచ్చాక ఇక్కడనుంచి తెప్పి పెడు దురు గాని..."

"ఎవరు?...."

"మీరే!...."

"మరే! నా కిదే పని!. .నా కసలు తీరుబడి వుండదు.." అన్నాడు. [సశేషం]



# పండుగ ప్రయాణం

శ్రీ మధిర భానుమూర్తి

(గత సంచిక తరువాయి)

సూర్యం విసుగుకు చూచి సరోజ అన్నది.

"ఒక్క మాటకే..."

"ఆ!...ఒక్క మాటంటే నీకేం తెలుసు?...దాని విలువ ఎంతో?..."

"పోన్లెండి! మీరు తేవద్దు...నా తంటాలు నేను పడతానుగా!...మీకు లేని బాధ మీ కెందుకు?..."

"ఆహా!...అంతలో విసుక్కోకు...మరి ఉన్న సంగతి అనుకోవద్దూ?..."

"సరే!...ఇందాకటినుంచి దీనిగురించి [illegible] అనుకున్నాంగా!...ఇప్పు డిక అసలు ప్రయాణాన్ని గురించి అనుకుందాం!...ఆ మాట చెప్పండి!..."

"అయితే ఇవాళే వెడదా మంటావా?" మళ్ళా ప్రశ్నించాడు సూర్యం.

అలాగ అనవసరమైన చర్చలలోకి దింపుతున్నందుకు సూర్యంమీద పట్టరాని కోపం వస్తోంది. క్షణ క్షణానికీ కోపం పెరిగిపోతుందేగాని తగ్గటం లేదు...కాని బొత్తిగా ఇరుకున పడిపోయింది. తనకు వచ్చిన కోపమంతా ప్రదర్శిస్తే అతనుఅసలు ప్రయాణమేలేకుండా చేస్తాడేమోనని భయంగానూ వుంది. కాదని వూరుకుంటే ఎంతకీ ఇదమిత్థంగా తేల్చి చెప్పటం లేదని బాధగానూ వుంది. అందుచేత చేతనైనంతవరకూ వినయంగా అణుచుకుని "అదేమిటండీ?...ఇంతా అయాక మళ్ళా మొదటికి వస్తారు?..." అంది.

"ఆహా!...అది కాదు...ఇవాళేనా—అని?..." అన్నాడు.

"ఊ!...ఇవాళే బాగుం దన్నారుగా!...అందు కేఅ—!..."

"మరి ఉత్తరం ఇలా వచ్చిందో లేదో అలా బయలు దేరితే బాగుంటుందా?..."

"ఏం?...ఎందుకు బాగుండదు?...పైగా, మనం ఇదివరకే ఎదురుచూస్తుంటిగా!—ఉత్తరం అంటే ఇవాళ వచ్చిందిగాని!..."

"ఏమిటి మనం ఎదురుచూస్తున్నది?..."

"అదేమండి! పండగ మాట!...మా వాళ్ళు రమ్మంటారని, మనం వెళ్ళాలని మనం అనుకోవటం లేదూ?... అసలు మీరిలాగ అంటారని నాకు ముందే తెలుసును... అందుచేతనే నేను వెళ్ళాళ్ళనుంచి అనుకుంటూ ఉన్నాను — ఇన్నాళ్ళ్నీ — ఈ ప్రయాణాన్ని గురించి."

అది మాత్రం నిజం!...

వెళ్ళాళ్ళనుంచి ఏం ఖర్మ?...

పెళ్ళయినదగ్గరనుంచి పండగవెళ్ళి వస్తున్నాటినుంచి అనుకుంటున్నాం—ఈ సంక్రాంతి పండగ ప్రయాణాన్ని గురించి."

"అవునా? మరి ఇంకేం?...ఇప్పుడు అంతా మరి కొత్త విశేషంలాగ మాట్లాడుతా రేం?..."

"సరికొత్త విశేషమని కాదు...నువ్వు కొత్తచీర ఏదో కొనుక్కోవా లనుకున్నావు కదా!...దాని సంగతి ఏం చేశావు?...మరిచిపోయావా?..."

"పోనిద్దురూ?...మరి ప్రయాణం వచ్చింది—ఏం చేస్తాం?..."

"అయితే చీర అక్కర్లేదన్నమాట..."

"తరవాత చూసుకుందాం లెద్దురూ!..."

"అప్పటికి నువ్వు కావాలనుకున్న రకం వుంటదా?"

"పోనీ...ఇంకేం చేస్తాం?...మరో అప్పుడు ఇంకో రకం...అంతేగాని ఇప్పుడు ప్రయాణం మాను కుంటామా?"

"అయితే సరే!...నీకే అక్కర్లేకపోతే నాకేం బాధ?...మిస్టర్ సూర్యం!—నీకు ఇరవై రూపాయలు లాభం...నిన్నటివరకూ ఆ చీర కావాలని పోట్లాడిన శ్రీమతి పుట్టింటినుంచి వచ్చిన ఆహ్వానం ధర్మమా అని ఇవాళ అక్కర్లేదంది...మంచి లక్కు నాన్నా... లాభసాటి బేరం...అదృష్టమంటుదప్పుడేరా?......" అన్నాడు సూర్యం.

"సరే బాగానే వుంది...మరి ఇంత లాభం తెప్పించిన శ్రీమతి కోరిక తీర్చండి..."

"అలాగే! ఏమిటి శ్రీమతి కోరిక?"

"ఇవాళే బయలుదేరి పుట్టింటికి వెళ్ళాలి!... అదే!....."

"ఓ! యస్!...అలాగే!...[illegible]!..."

"అయ్యో! [illegible]...[illegible]?..."

[illegible] అన్నాడు.

"ఏం అక్కర్లేదు....ఇంకాక చెప్పానుగా!—నువ్వాదు విసిగించకు చాలు!..."

"ఓ!...అవునూ!....నేనే మరిచిపోయాను...పుట్టింటికిగా ప్రయాణం!...అంటునేను ఒక్క నిమిషం చాలు!...."

"ఊ! పోన్లెద్దురూ! ఏదో ఒకటి...ఇంకా ఏం ఏడిపిస్తారు?...."

"అబ్బ! ఏడిపించటం లేదు...ఊరికే నవ్విస్తంటే!...ఏదీ!...నా బట్టలుకూడా ఆ పెట్టెలో వేసెయ్!...నేను వెళ్ళి సుబ్బారావుకి చెప్పి, సెలవు గ్రాంటు చేయించుకుని త్వరగా బండి తీసుకు వస్తాను. నేను వచ్చేటప్పటికి నువ్వు సిద్ధంగా వుండాలి సుమా!..." అని హెచ్చరించాడు.

"మీరు ఆ పనులు పూర్తి చేసుకుని రండి...నేను నిమిషంలో అన్నీ సర్దేసి, సిద్ధంగా వుంటాను...." ముఖంలో సంతోషం పొంగ్గా కనిపించింది.

"అమ్మాయి చాలా హుషారుగా వుంది!"

"మరి పుట్టింటి ప్రయాణంకాదూ?" అంటూ ముసిముసి నవ్వులు నవ్వింది సరోజ.

"ఇంక ఆలస్యం చెయ్యకండి!..." అని హెచ్చరించింది సరోజ.

"యస్! మేడమ్!..." అన్నాడు సూర్యం.

ఇద్దరూ చెరో వైపుకీ నిష్క్రమించారు—వారి వారి పనులు చూసి ప్రయాణానికి తయారవటంకు..

(సమాప్తం)

